

అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్‌జెడి డాక్టర్.చప్పిడి కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి ఆధ్వర్యంలో జాయ్ ఆఫ్ గివింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాయ్ ఆఫ్ గివింగ్ కార్యక్రమం చాలా అద్భుతమైన కార్యక్రమమని, ప్రతి మనిషి సహజంగా తన కోసం మాత్రమే ఆలోచించుకుంటాడని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా అందరికి మంచి జరగాలనే ఉన్నతమైన గుణం విద్యార్థి దశ నుంచి అలబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కెఎస్ రత్నకుమార్, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ బి.అనురాధ, అర్థశాస్త్ర విభాగాధిపతి డివికెఎస్ లక్ష్మి, బి.చంటమ్మ, సివి.రామలక్ష్మి పాల్గొన్నారు.

అంతా మొక్కుబడే..!

▸ పలువురు ప్రజాప్రతినిధుల డుమ్మా ▸ అరకొర అంశాలకే పరిమితం ▸ ఇదీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్‌పి సమావేశం తీరు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జిల్లాను వేధిస్తున్న ప్రధాన సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపాల్సిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సమావేశం మొక్కుబడిగా మారింది. పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కీలక మీటింగ్‌కు డుమ్మా కొట్టారు. కేవలం రెండు గంటల్లోనే అరకొర అంశాలను చర్చించి మమా అనిపించేశారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ అధ్యక్షతన మంగళవారం జిల్లా పరిషత్తు సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. షెడ్యూల్ ప్రకారం కాకుండా గంట ఆలస్యంగా సమావేశం ప్రారంభం కాగా కేవలం 2 గంటల వ్యవధిలోనే మీటింగును ముగించడం విశేషం. రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణు, కాకినాడ ఎంపి వంగా గీత, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు కృతికా శుక్ల, హిమాన్స్ శుక్ల, తూర్పుగోదావరి జిల్లా జెసి ఎన్.తేజ్ భరత్, జడ్‌పి సిఇఒ రమణారెడ్డి, అనపర్తి, రాజోలు, రంపచోడవరం ఎంఎల్‌ఎలు సత్తి సూర్యనారాయణ రెడ్డి, రాపాక వరప్రసాద్, నాగులపల్లి ధనలక్ష్మి, ఎంఎల్‌సిలు కర్రి పద్మశ్రీ, తోట త్రిమూర్తులు మాత్రమే పాల్గొన్నారు. మూడు జిల్లాల నుంచి ఇంకా అనేక మంది ప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. అన్ని శాఖల అధికారులు పాల్గొన లేదు. దీంతో పలు సమస్యల పరిష్కారానికి చోటు దక్కలేదు. అజెండాలో వివిధ శాఖలకు సంబంధించి 30 అంశాలను పొందు పర్చగా వ్యవసాయం, ఇరిగేషన్, పౌర సరఫరాలు, ఆర్‌డబ్ల్యుఎస్, వైద్య ఆరోగ్య తదితర 10 శాఖలకు చెందిన చర్చకే పరిమితమ య్యారు. అనపర్తి ఎంఎల్‌ఎ సూర్యనారాయణ రెడ్డి మాట్లా డుతూ భూమి గల రైతు బయోమెట్రిక్ ఉంటేనే ధాన్యం కొనుగోలు చేస్తామనే నిబంధన ఈ ఏడాది నుంచి తప్పనిసరి చేయడంతో రైతులకు ఇబ్బం దులు ఎదురవు తాయన్నారు. రైతులు ఎక్కడో ఉంటారని, అయితే కౌలుకు సాగు చేసే రైతులు ధాన్యాన్ని అమ్ముకో వాలంటే ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై తూర్పు గోదావరి జెసి తేజ్‌భరత్ మాట్లాడుతూ రైతుల బయోమెట్రిక్ తప్పనిసరి కాదని స్పష్టం చేశారు. గొల్లప్రోలు జడ్‌పిటిసి సభ్యులు లోవరాజు మాట్లాడుతూ రేవతి అనే వరి విత్తనాలను సాగు చేసి అనేక మంది రైతులు నిండా మునిగిపోయారన్నారు. దీనిపై కాకినాడ జిల్లా వ్యవసాయ శాఖ జెడి విజయకుమార్ మాట్లాడుతూ రేవతి కంపెనీకి చెందిన కొన్ని విత్తనాలు నకిలీ వచ్చినట్లు తాము గుర్తించామన్నారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు చేపడతామన్నారు. ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు మాట్లాడుతూ గత సీజన్లో కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రవాణా, గన్ని బ్యాగులు ఖర్చులు నేటికీ ఇవ్వలేదన్నారు. దీనిపై కోనసీమ కలెక్టర్ హిమాన్స్ శుక్లా మాట్లాడుతూ ఖరీఫ్ కొనుగోలుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. యు.కొత్తపల్లి జడ్‌పిటిసి సభ్యులు గుబ్బల తులసి కుమార్ మాట్లాడుతూ కాకినాడ వాకలపూడి బీచ్ రోడ్డు గోతులమయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి వేణు మాట్లాడుతూ జిల్లాలో పలుచోట్ల రహదారులు గోతులమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు కనీసం గోతులు మరమ్మతులైనా చేపట్టాలని ఆదేశించారు. ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు దంపతులను ప్రజాప్రతినిధులు, అధికారులు గజమాలతో ఘనంగా సత్కరించారు.

మాట్లాడుతున్న మంత్రి చెల్లుబోయిన వేణు, చిత్రంలో జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి, కలెక్టర్ కృతికా శుక్ల, ఎంపి గీత

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్, చిత్రంలో ఎంపి భరత్, కమిషనర్ దినేష్‌కుమార్, తదితరులు

ప్రత్యేక ఆకర్షణగా రాజమహేంద్రవరం

-రూ.177 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు
-పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మంత్రి ఆదిమూలపు వెల్లడి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం నగరం ప్రత్యేక ఆకర్షణకు కేంద్రంగా నిలుస్తుందని మున్సిపల్ శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ అన్నార. నగరంలో రూ.177 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన త్వరలో చేపట్టబోయే పలు పనులకు మంగళవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎంతో సాహసోపేతంగా నిర్ణయాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో నడిపిస్తున్నారని తెలిపారు. అదే క్రమంలో రాజమహేంద్రవరం నగరంలో ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా సుమారు రూ. 330 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు రెండు పూట్ల స్వచ్ఛమైన తాగునీరు అందించే క్రమంలో కొట్లాది రూపాయలను హెచ్చించడం జరిగిందని పేర్కొన్నారు. నగర పాలక సంస్థ ప్రజా సమస్యలను తెలుసుకోవడంతోపాటు భద్రతతో కూడిన మరింత మెరుగైన పరిపాలన అందించే దిశగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ దిశగా అడుగులు వేస్తుందన్నారు. రాజమహేంద్రవరం నగరాభివృద్ధి కొరకు ఇంత పెద్దఎత్తున నిధులు మంజూరు చేయటం సిఎంకి రాజమహేంద్రవరం నగరం పట్ల ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని వెల్లడిస్తుందని తెలిపారు. నగరానికి రూ.125 కోట్లను ప్రత్యేకంగా విడుదల చేయడం జరిగిందన్నారు. విశాలమైన రోడ్లు, మెరుగైన డ్రైనేజీ, సెంట్రల్ బ్యూటిఫికేషన్, పచ్చదనంతో కూడిన విశాలమైన పార్కులు వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా స్మార్ట్ సిటీ దిశగా నగరాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. నగర అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ మాధవీలత, మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్, పనితీరు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్.మాధవీలత, ఎంపి భరత్ రామ్, కమిషనర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ నగరంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వాటి నిర్వహణ విషయంలో నగర ప్రజలు సహకారాలు అందించాలని పేర్కొన్నారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్, అత్యాధునిక సమావేశ మందిరం ద్వారా చేపడుతున్న విధి విధానాలను మంత్రికి వివరించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ సత్తి సూర్యనారాయణ రెడ్డి, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్, ఇంజనీరింగ్ చీఫ్ పి.ఆనందరావు, ఆర్‌ఎంసి అధికారులు పిఎం సత్యవేణి, జి. పాండురంగారావు, కె.సాంబశివరావు, రుడా మాజీ చైర్‌పర్సన్ ఎం.షర్మిల రెడ్డి, నగర కోఆర్డినేటర్ గూడూరు శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వరిని కలిసేందుకు అనుమతి కావాలా..?

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని కలిసేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలా? అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసు ప్రశ్నించారు. స్థానిక ఆర్వీ నగర్‌లోని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ క్యాంపు కార్యాలయం వద్ద మీడియా పాయింట్ వద్ద మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాల్సిన అవసరం తమ పార్టీ నాయకులకు లేదని, భువనేశ్వరిని కలిస్తే కేసులు ఎందుకు పెడతారని ప్రశ్నించారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, కేసులు పెట్టి... పెట్టి వారికి అలుపొస్తే టిడిపి నాయకుల్లో దూకుడు పెరుగుతుందన్నారు. జగన్ ఒక పెద్ద రాక్షసుడు కాబట్టి, రాష్ట్రాన్ని చీకటిలోకి తీసుకెళ్లిపోయి భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని, అందుకే మద్యంతో అభిషేకం చేశామన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కుడుపూడి సత్తిబాబు, శెట్టి జగదీష్, సంసాని ప్రసాద్, దాస్యం ప్రసాద్, బొమ్మనమైన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు అక్కడే

ప్రజాశక్తి - గోపాలపురం

వైసిపి పాలనలో నియోజకవర్గంలో సమస్యలు ఎక్కడికక్కడే అన్నట్లుగా ఉన్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు విమర్శించారు. స్థానిక గోపాలపురంలోని ప్రయివేటు పాఠశాల ఆవరణంలో గోపాలపురం నియోజవర్గం సిపిఐ కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గంలో అనేక సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. జగనన్న కాలనీని గోపాలపురానికి సుధీర ప్రాంతంలో కేటాయించడం వల్ల లబ్ధిదారులు ఎవరు అక్కడికి పోవడం లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శాశ్వత అధ్యాపకులు, ఆర్‌ఓ ప్లాంట్ లేదన్నారు. భీమోలు దళితుల భూముల సమస్య పరిష్కారానికి నోచుకోలేదనానరు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.కొండలరావు, సిపిఐ నాయకులు చింతలపూడి సునీల్, గుడివాడ రేవతి, ఎఐవైఎఫ్ నాయకులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డును పరిశీలిస్తున్న సర్పంచ్ నాగలక్ష్మి

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని కరగపాడు పంచాయతీ పరిధిలోని బుచ్చిపాలెంలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్ బొమ్మిన నాగలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు బొమ్మిన నాగరాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ సమస్య గ్రామానికి శాపంగా ఉండేదని, ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు చొరవతో పరిష్కారం అయిందని అన్నారు. చేపట్టిన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను నాణ్యతగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. సిసి రోడ్డు, డ్రైనేజీకి అవసరమైన నిధులను సమకూర్చిన ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో గ్రామ కార్యదర్శులు రాంబాబు, రవితేజ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బిఎస్‌పి బహిరంగ సభ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరంలో నేడు జరిగే బహుజన సమాజ్ పార్టీ(బిఎస్‌పి) బహిరంగ సభను జయప్రదం చేయాలని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మర్రి మహాలక్ష్మడు పిలుపునిచ్చారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు తాడిపర్రు రోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ సభ జరుగుతుందని ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'

అసలు అక్కడ ఉంటే కదా...
ఇక్కడ కాపాడ్డానికి..!!!

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

గోకవరంలోపౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ జ్యోతుల

ప్రజాశక్తి - యంత్రాంగం

అర్హులైన అందరికీ కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. **తాళ్లపూడి** మండలంలోని తాడిపూడి గ్రామంలో మంగళవారం జరిగిన జెఎఎస్ శిబిరాన్ని మంత్రి తానేటి వనిత సందర్శించారు. అవసరమైన రోగులకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నామా గోపాలం, సొసైటీ అధ్యక్షులు మండిగ గిరి, జడ్‌పి వైస్ ఛైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, వైసిపి నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, తహశీల్దార్ టి.రాధిక, గ్రామ కార్యదర్శి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **గోకవరం** మండలంలోని మల్లవరం గ్రామంలో నిర్వహించిన జెఎఎస్ శిబిరంలో ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు. ఐసిడిఎస్ ద్వారా గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేశారు. నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వెల్ నెస్ సెంటర్, ఆర్‌బికె భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇదుదుల లక్ష్మీ అర్జునరావు, వైసిపి నాయకులు పైలా కళ్యాణ్, గోకడా చిట్టిబాబు, పల్లెల నాగు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండలంలోని సూర్యారావు పాలెంలో జెఎఎస్ కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్ కఠారి సిద్ధార్థ రాజు ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 510 మందికి వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెండే లలిత కుమారి, ఉప సర్పంచ్ నందిన శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యురాలు పెదపోలు వెంకటలక్ష్మి, వైసిపి నాయకులు మెండే శ్రీనివాస్, దుద్దుపూడి కాశీ విశ్వనాథం, ఎంపిడిఒ జివిఎస్‌ఆర్‌కె.రాజు, ఇఒపిఆర్‌డి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వై బాలకష్ణ పాల్గొన్నారు. **గోపాలపురం** మండలంలోని కొవ్వూరుపాడు ప్రభుత్వ పాఠశాల వద్ద జెఎఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు పాల్గొన్నారు. వైద్య బందం వైద్య పరీక్షలు చేయడంతోపాటు ఉచితంగా మందు లను అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం కొవ్వూరుపాడులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉండవల్లి సత్యనా రాయణ, సర్పంచ్ చిలక లక్ష్మణ స్వామి, ఎంపిటిసి సభ్యులు సూర్యనారాయణ, తహశీల్దార్ బి.రవీంద్రనాథ్, ప్రత్యేకాధికారి సత్య గోవింద్, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, ఎఒ రాజారావు, పాల్గొన్నారు. **పెరవలి** మండలంలోని తీపరు గ్రామంలో జెఎఎస్ శిబిరాన్ని ఎంపిపి కె.సీతారాం ప్రసాద్ ప్రారంభించారు. అనపర్తి ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ముఖవర్మ, డాక్టర్ పి. తేజశ్రీ, డాక్టర్ ఎఎస్.కృష్ణవేణి వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటిపల్లి శ్రీదేవి, ఉప సర్పంచ్ కె.నారాయణరావు, ఎంపిటిసి సభ్యులు ఆర్.వెంకటేశ్వరరావు, కె.భూపతి, బి.రంగారావు కార్యదర్శి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నవంబర్ నాటికి ఆమోదం పొందాలి

ప్రజాశక్తి - గోకవరం

2024-25 ఏడాదికి ఉపాధి హామీ వేతనదారులకు పనులు కల్పించేందుకు అన్ని రకాల పనులను గుర్తించి నవంబర్ నాటికి పరిపాలన ఆమోదం పొందాలని డ్వామా పిడి పి.జగదాంబ ఆదేశించారు. మండలంలోని కృష్ణునిపాలెం, కొత్తపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయ, రైతు భరోసా, వెల్ నెస్ సెంటర్ల భవనాలను ఆమె మంగళవారం పరిశీలించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై తహశీల్దార్ సుగుణ, వ్యవసాయ శాఖ అధికారిణి రాజేశ్వరి, తదతరులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో 2024-25 సంవత్సరానికి ఉపాధి హామీ పథకంపై రూపొందించిన ప్రణాళికపై చర్చించారు. ఈ సమావేశంలో ఎపిఒ పిఎస్.అప్పలరాజు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, సచివాలయం సిబ్బంది వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సర్కస్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని చివటం గ్రామంలో సోమవారం రాత్రి ప్రదర్శించిన సర్కస్ గ్రామ ప్రజలను ఆకట్టుకుంది. జెమిని సర్కస్, ఏలూరు కళాకారులు ప్రదర్శించిన ఈ ప్రదర్శనలో ఒక వ్యక్తి పొడవాటి ఇనుప చువ్వను తన కంఠం వద్ద ఉంచి దానిని వంచడం, మూడేళ్ల చిన్నారి బాలుడు వెదురుగడపై నిలబడి చేసిన విన్యాసం, ఓ వ్యక్తి తన నోటితో సైకిల్ లేపడం, వంటి పలు విన్యాసాలు చూపరులకు ఆశ్చర్యానికి గురిచేశాయి.

గాజాపై సైనిక చర్య దారుణం

ప్రజాశక్తి - రాజానగరం

గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న సైనిక ముట్టడి దారుణమని సిపిఐ(ఎంఎల్ న్యూడెమోక్రసీ) జిల్లా కార్యదర్శి ఎం.దుర్గా ప్రసాద్ అన్నారు. ఇజ్రాయిల్ సైనిక ముట్టడిపై ఐక్యరాజ్య సమితి తీర్మానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యూడెమోక్రసీ కేంద్ర కమిటి పిలుపు మేరకు మంగళవారం స్థానిక జోగి జగన్నాథరావు రాజు బహదూర్ అన్నదాన సత్రం నుంచి బస్ స్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మ్టాల్లడుతూ పాలస్తీనా ప్రజల తలదాచుకుంటున్న గాజాపై ఇజ్రాయెల్ అమెరికా అండతో దాడి చేస్తుందన్నారు. ఐక్యరాజ్యసమితిలో చేసుకున్న తీర్మానాలను ఇజ్రాయిల్ అమలు చేసి దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జె.సత్తిబాబు రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు మరుకుర్తి వీరలక్ష్మి, నక్కా లక్ష్మీ గున్నూరు నూకరాజు, సీత, బుల్లి పాల్గొన్నారు.

బిసిల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - కడియం

సమావేశంలో మాట్లాడుతున్న చందన నాగేశ్వర్

బిసిల అభ్యున్నతికి, సంక్షేమానికి సిఎం జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారని రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ వైసిపి కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. స్థానిక గిరిజాల కృష్ణ ప్రసాద్ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన బిసి సదస్సులో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకూ అన్ని పార్టీలకూ పల్లకీ మోసే బోయలుగా ఉన్న బిసిలు, ఇకపై పల్లకీలో కూర్చోబోయే రోజులు ఆసన్నమవుతున్నాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో బిసిల సంక్షేమం గురించి కానీ, వారికి రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచన కానీ ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. రాష్ట్ర బిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పాలిక శ్రీను మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సమయంలో బిసిలు వైసిపికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి శేషగిరి, బండారు శ్రీను, గుత్తుల వాసు, లావేటి రమేష్, బైవరపు నాగేశ్వర రావు, సర్కారు భాష, పూడి వీరబ్రహ్మం పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. స్థానిక నాయి బ్రాహ్మణ సంఘ భవనంలో రాళ్లపాటి చిన్నారావ్, తమరాపు నాని, అత్తిలి శ్రీనివాస్, తమరాపు శ్రీనివాస్ అధ్యక్షతన సంఘం నూతన అధ్యక్షుడిగా గనిరెడ్డి శంకర్రావు, ప్రధాన కార్యదర్శిగా అలజింగి వెంకటరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో కెఎన్.దుర్గారావు, ఎన్. లక్ష్మణరావు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి - పెరవలి

జగనన్న కాలనీలో లబ్ధిదారుల నుంచి డబ్బులు తీసుకుని ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలం చూపించకపోవడాన్ని నిరసిస్తూ టిడిపి, జనసేన పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో ఆ పార్టీల శ్రేణులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. మండలంలోని ఖండవల్లి గ్రామంలో నిర్వహించిన ఈ ర్యాలీలో టిడిపి మండల అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ(శ్రీను) మాట్లాడుతూ లబ్ధిదారులు వడ్డీపై అప్పులు చేసి డబ్బులు కట్టినా ఇప్పటివరకు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. లబ్ధిదారులందరికి తక్షణం ఇంటి స్థలాలు చూపించి గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు భూపతిరాజు రవివర్మ, పులిదిండి నాగరాజు, అడ్డగళ్ళ సత్తిబాబు, అనుకుల శ్రీనివాసరావు, బందావనం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - చాగల్లు

లబ్ధిదారునితో మాట్లాడుతున్న మంత్రి వనిత

కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. చాగల్లులోని ఎస్‌సి కాలనీ పాతపేటలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం జగన్ ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఇంటి స్థలాలతోపాటు, ఇంటి నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం, మంచి నీటి సదుపాయాలు, వీధిలైట్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు బురద చల్లుతున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను గమనించాలని ప్రజలను ఆమె కోరారు. రానున్న ఎన్నికల్లో 175కి 175 స్థానాల్లో ఘనవిజయం సాధించడం ఖాయమని ఆమె జోస్యం చెప్పారు. ప్రతిపక్షాల కుట్రలను ప్రజలు గ్రహించి రాబోయే ఎన్నికల్లో మరోసారి జగన్‌ను సిఎంను చేసుకునే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టా వీరస్వామి, గ్రామ సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, ఎంపిటిసి సభ్యురాలు ఉన్నమట్ల విజయ కుమారి, వైసిపి నాయకులు గంద్రోతు సురేంద్ర, జజ్జువరపు రామచంద్రరావు, గూడపాటి శివ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆరోగ్యంతో విడుదల కావాలి

ప్రజాశక్తి - దేవరపల్లి, రాజమహేంద్రవరం రూరల్


పూజలు చేస్తున్న మద్దిపాటి వెంకటరాజు

దేవరపల్లి గ్రామంలోని పల్లపు వీధిలో కొలువైన అమ్మ వారిని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గోపా లపురం నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకట్ రాజు ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబు పూర్తి ఆరోగ్యంతో జైలు నుంచి బయటకు రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆండ్రు అనిల్, గన్నమని హరికృష్ణ, ఉప్పులూరి రాము,.కాట్రు భీమరాజు, కొండపల్లి దొరయ్య, తదితరులు పాల్గొన్నారు. ధవళేశ్వరం గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు పండూరి అప్పారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మత్చేటి శివసత్య ప్రసాద్, నాయకులు జ్యోతుల సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబుపై కక్షపూరితంగా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్ని లేని అవినీతిని ఉన్నట్లుగా చూపి అక్రమంగా అరెస్టు చేసి జైలు పాలు చేసిందన్నారు. ఈ కుట్ర కేసులో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆళ్ల.ఆనందరావు, యర్రమోతు.ధర్మరాజు, తలారి.మూర్తి, పల్లా.రామస్వామి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్ల కోసం 25 మంది గుర్తింపు

ప్రజాశక్తి - తాళ్లపూడి

నిడదవోలుకు చెందిన శ్రీమతి రాజేశ్వరి రామకష్ణ లైన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో తాళ్లపూడిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో 25 మందికి ఆపరేషన్లు చేసేందుకు నిడదవోలు ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తాళ్లపూడి కేంద్ర ప్రతినిధి డాక్టర్ నాగరాజు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా ప్రతిరోజు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి నిడదవోలు ఆసుపత్రిలో ఆపరేషన్ చేసిన తర్వాత నెల రోజులకు సరిపడా మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ శిబిరంలో శ్రావణి, రాజీవ్, హరిబాబు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు పండ్లు, రొట్టెల పంపిణీ

ప్రజాశక్తి - గోకవరం

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలకు వ్యాపారవేత్త కంబాల శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో మంగళవారం పండ్లు, రొట్టెలు ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటి సభ్యులు కర్రి సూరారెడ్డి, పెనుగొండ సత్యానందం మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఆస్పత్రికి వస్తున్న గర్భిణీలకు శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ రాణి, ప్రసాద్, మని, కోటి, వీరబాబు, దేవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బైకులు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం సన్నవిల్లికి చెందిన జనిపెల్ల వెంకటేష్ మంగళవారం రాత్రి బైకుపై ఉప్పలగుప్తం వెళ్తున్నాడు. అమలాపురం రూరల్ మండలం సమనసకు చెందిన చవల కృష్ణ ఉప్పలగుప్తంలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. తిరిగి బైకుపై సొతూరు సమనస పయనమయ్యాడు. ఉప్పలగుప్తం ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై గోరకనమూడి మురుగు కాలువ వంతెన సమీపంలో వీరు ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు 108లో అమలాపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

యువతి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం ఎ.వేమవరంలోని మన్న నగర్ కాలనీకి చెందిన చిత్రపు సాయిత్య మణికంఠేశ్వరి(17) అదృశ్యమైందని ఆమె తండ్రి బాలరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అమలాపురం తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 16 మధ్యాహ్నం నుంచి బాలిక కనిపించడం లేదని బాలరాజు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ పరదేశి తెలిపారు. బాలిక ఆచూకీ తెలిసిన వారు అమలాపురం తాలూకా పోలీస్ స్టేషన్ 9440796562, 9440796525 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

గాయపడిన వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

తన స్వగృహంలోని బాత్రూంలో ప్రమాదవశాత్తు పడి తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోపాలపురం గ్రామానికి చెందిన గోళ్ల రమణమ్మ(70) ఈ నెల 15న బాత్రూంలో ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోవడతో తలకు తీవ్రగాయమైంది. ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి ఆమె మృతి చెందినట్లు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. మృతిరాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఓటర్ నమోదుకు 39 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో కొత్త ఓటరుగా నమోదుకు 39 దరఖాస్తులు వచ్చాయని ఆర్‌డిఒ జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారికి సంబంధించి 15 దరఖాస్తులు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణల కోసం 14 దరఖాస్తులు, చిరునామా మార్పు కోసం ఆరు దరఖాస్తులు వచ్చాయన్నారు. నియోజకవర్గ పరిధిలో 10 మంది కంటే ఎక్కువమంది ఓటర్లు ఉన్న ఒకే డోర్ నెంబర్ ఇళ్లు 191 గుర్తించామన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

జిజిహెచ్ వద్ద చిరువ్యాపారులకు అనుమతి ఇవ్వాలి

కాకినాడ : ప్రభుత్వాసుపత్రి వద్ద చెన్నై కాఫీ షాప్‌నకు అనుమతి ఇచ్చిన విధంగా చిరువ్యాపారులకూ అనుమతి ఇవ్వాలని, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని పౌరసంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. చిరువ్యాపారులకు అనుమతి లేదని చెప్పిన నగర పాలక సంస్థ అధికారులు చెన్నయ్ కాఫీ షాప్‌నకు ఏ నిబంధన ప్రకారం షాపు కేటాయించాలో తెలపాలని పేర్కొంది. 2002లో అప్పటి కౌన్సిల్ 14 స్థలాలు ఎంపిక చేసి పెట్టీ షాపులు నిర్మించే తీర్మానం చేయగా వాటిని ఇరవై ఏళ్లుగా రికార్డులకు పరిమితం చేశారన్నారు.

In The Court Of The Hon'ble VIth Addl. District Judge :: Kakinada
G.O.P.No. 67/2023
(In The Matter Of Sale Of Minor's Property By Guardian)
Between:
1) Mallipudi Veera Venkata Satyanarayana (Father & Natural Guardian of Mallipudi Indupriya, Who is having Petition Schedule Property)
2) Mallipudi Padmavathi (Mother & Natural Guardian of Mallipudi Indupriya, Who is having Petition Schedule Property) ***...Petitioners***
AND
Nill ***...Respondents***

పై నెంబరులో తెలిపిన పిటీషనర్సు తన కుమార్తె మల్లిపూడి ఇందుప్రియ మైనరు అయినందున ఆమెకు చెందిన ఈ క్రింది తెలిపిన షెడ్యూలులో అనిర్ధిష్టపు వాటా ఆస్థిని మైనరు చదువు మరియు ఇతర ఖర్చుల నిమత్తం అమ్ముటకు పిటీషనర్సుకు పర్మిషన్ ఇప్పించమని పిటీషను దాఖలు చేయడమైనది. సదరు విషయమై ఎవరికైననూ అభ్యంతరములు ఉన్న ఎడల పై కోర్టు వారి ఎదుట **ది.10-11-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరై వారి యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను.** లేని ఎడల పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE: East Godavari District, Samalkot Sub Registry, Samalkot (M), Samalkot Municipality, Jaggammagaripeta (V), S,.No. 104/2, Site to an extent of 94.93 Sq. yards towards Northern Side along with Mangalore Tiled House therein bearing D.No. 16-2-82 along with all easement rights situated within the following Boundaries: ***East:*** 22.3 ft-Road, ***West:*** 22.4 ft-Property belongs to Mallipudi Rajesh and Mallipudi Ramesh, ***North:*** 38.4 ft-Joint Lane belong to Mallipudi Veerabhadra Rao, Rednam Suryanarayana, Mallipudi Rajesh and Mallipudi Ramesh, **South:** 38.4 ft-Land and House belong to Mallipudi Veerabhadrarao.

Within the above boundaries an Undivided and Unspecified Half Share in the total Site to an extent of 94.93 Sq. Yards towards Northern side along with Mangalore Tiled House bearing D.No. 16-2-82 and all other easement rights.

K.V.S.V.LAKSHMAJI RAO (VENU)
Advocate, D.No.6-1-9/1, Suryarao Peta, Kakinada-1. Cell: 98662 11196

మీడియా రైటింగ్‌పై వర్క్ షాప్

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ, మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మీడియా రైటింగ్స్‌పై వర్కుషాపు నిర్వహించామని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సమాజాన్ని చైతన్య పరచేవి సృజనాత్మక రచనలేనన్నారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్, ఐటి వంటి రంగాలతో పాటూ మీడియా రంగాన్ని కూడా ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన ఎన్ఎస్ఎస్ అడ్వైజరీ కమిటీ మెంబర్ డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మీడియా అనేది సమాజాన్ని అత్యంత ప్రభావితం చేసే రంగమన్నారు. ఈ రంగంలో అరుదైన గౌరవం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ జర్నలిస్టు కొరిపెల్ల శ్రీనివాసు హాజరయ్యారు. వార్త రాసే విధానాన్ని నేర్పించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యాపక బందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జి మూర్తి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, తెలుగు శాఖధిపతి తేజేశ్వరరావు, ఎల్ దివాకరరావు పాల్గొన్నారు.

ఎంఎల్ఎను ఆహ్వానిస్తున్న వెంకటరమణ తదితరులు

సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణకు సన్నాహాలు

ప్రజాశక్తి - అన్నవరం

బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణకు అన్నవరంలో సన్నాహాలు చేస్తున్నామని వైసిపి నాయకుడు దారా వెంకటరమణ తెలిపారు. జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేస్తామన్నారు. స్థానిక పెద్దలతో కలిసి ఈ విషయంపై ఎంఎల్ఎను కలిసి ఆహ్వానించామని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

సైంటిఫిక్ రైటింగ్ అండ్ పబ్లిషింగ్‌పై వెబినార్

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో సైంటిఫిక్ రైటింగ్ అండ్ పబ్లిషింగ్ అనే అంశంపై నిర్వహించిన వెబినార్ విజయవంతంగా ముగిసిందని ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ వెబినార్‌కు రిసోర్స్ పర్సన్‌గా స్ప్రింజర్ నాచుర్ ఎడిటర్స్ సోనాల్ చౌదరి, పునీత్ భరద్వాజ్ పాల్గొన్నారు. ఈ వెబినార్‌లో రీసెర్చ్ పేపర్ ప్రిపరేషన్, జర్నల్ ఎంపిక విధానం, సమీక్ష ప్రక్రియ, నైతిక ప్రచురణ అనే అంశాలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కెవిఎస్ఆర్.మూర్తి, ఆదిరెడ్డి రమేష్, డోలా సంజయ్, గ్రంథాలయ విభాగం అధిపతి కె.అశోక్ కుమార్ పాల్గొన్నారు.

డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ సునీత పేర్కొన్నారు. బిఎ, బి.కామ్, బి.ఎస్‌సిలో సీట్ల కోసం ఈనెల 19లోగా రూ.400 కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాల సమయంలో హాజరుకావాలన్నారు. స్పాట్ అడ్మిషన్ పద్ధతిలో హాజరైన విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు వర్తించబోవని తెలిపారు.

In The Court Of The Hon'ble Principal District Judge Rajamahendravaram
A.R.B.E.P.No. 65/2023
A.C.No. 190/2020
Between:
M/s. Shriram Transport Finance Ltd., Mandepeta Rep by. its G.P.A.Holder, S.Nookaraju. ***...D.H.R***
AND
Kudupudi Subrahmanyam and Others ***...J.D.R's***
TO: Varamsetti Srinivasu, S/o. Venkata rao, D.No. 1-38, Main Road, Nadhurubada, Rama chandrapuram, E.G.Dist. ***...2nd J.D.R***

పై నెంబరు గ్రంథములో మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపిననూ మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.02-11-2023 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైన తెలిపిన కోర్టుకు హాజరు అయ్యి సదరు పై గ్రంథములో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు గ్రంథము మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి, ది.16-10-2023.

RAPARTHI CHITTIBABU
RAPARTHI VIJAYA KUMAR
Advocate, Rajahmundry.
Cell: 99490 82146

IN THE COURT OF THE 9th ADDITIONAL DISTRICT JUDGE (MACT) AT KOVVUR :: E.G.Dt.
M.V.O.P.No: 91/2022
Between:
1) Smt. Bodasingu Lakshmi and others. ***...Petitioners***
AND
1) Sri. P.Palani and others ***...Respondents***
Notice to 1st & 2nd Respondents
1st Respondet: Punyamurthy Palani, S/o. Punniyamurthy, aged 42 years, Male, Hindu, Driver of Lorry bearing No. TN 12 AS 1922, R/o. D.No.492, Perumal Kovil Street, Perunagar, Uthiramerur, Kancheepuram, Tamilnadu.
2nd Respondent: K.Anandi Babu, S/o. Not Known, aged Not Known, Male, Owner of Lorry bearing No. TN 12 AS 1922, R/o. D.No.6, Rani Ammal Nagar, Near Syed Sadhik Nagar Mosque, Poonamallee, Chennai-56.

In the above matter you are the 1st and 2nd Respondents and for your appearance the case was posted to **29-12-2023.** On that day you can appear on your own or through an Advocate before the Hon'Ble court at 10:30 A.M. Hence the case is decreed against you in your absence.
(Order of the Hon'Ble court)
KODURI NARASIMHA RAO
Advocate
Kovvur, E.G.Dt., A.P.

యానాం వార్తలు

థియేటర్ అటెండెంట్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - యానాం

డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖలో థియేటర్ అటెండెంట్ పోస్టు కోసం ఈ నెల 15న జరిగిన పరీక్షా ఫలితాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ కార్యదర్శి ఎల్.కుమార్ మంగళవారం విడుదల చేశారు. యానానికు చెందిన సంగాని శేషగిరిరావు, పెసింగి చిట్టిబాబు, బొమ్మిడి వెంకటేష్,పెయ్యల నరసింహమూర్తి, మల్లాడి శ్రీహరి, ఎం.సుదర్శన్, మల్లాడి నీలాద్రి, శేరు దీపక్ కుమార్, దొమ్మేటి రాజరవీంద్రకుమార్, అడపా సంపత్‌కుమార్ ఎంపికయ్యారు..

చేతుల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి - యానాం

అంతర్జాతీయ చేతులు పరిశుభ్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మదర్ థెరిస్సా నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఇందిరాగాంధీ గవర్నమెంట్ గర్ల్స్ ప్రైమరీ స్కూల్లో మంగళవారం చేతులు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళారూపాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వివి.ఆచార్యులు, కె.శ్రీనివాస్, ఎస్.అమీర్, ధనకుమారి, సత్యశ్రీ, దుర్గేశ్వరి పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో తలపడుతున్న విద్యార్థులు

సిబిఎస్ఇ సౌత్ జోన్ చెస్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావుపేటలోని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో మంగళవారం సిబిఎస్ఇ సౌత్‌జోన్-1 చెస్ పోటీలు ప్రారంభమయ్యాయి. ప్రారంభ సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్ ఛాంపియన్ అసోసియేషన్ అధ్యక్షులు, సిబిఎస్ఇ అబ్జర్వర్ కెవివి.శర్మ మాట్లాడారు. ఈ పోటీల్లో నాలుగు రాష్ట్రాల నుంచి 300 పాఠశాలలకు చెందిన 1,200 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. మూడు రోజులపాటు పోటీలు జరుగుతాయన్నారు. దీనికి ఆతిథ్యం కల్పించిన శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్ డైరెక్టర్ సిహెచ్.విజయ్‌ప్రకాష్‌ను ఆయన అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెస్ అసోసియేషన్ కార్యదర్శి,పోటీల కన్వీనర్ ఎస్.భీమారావు మాట్లాడుతూ గతేడాది ఈ పోటీలు తమిళనాడులో జరిగాయన్నారు. ఈ ఏడాది పోటీలు కాకినాడ జిల్లాలో జరగడం హర్షణీయమన్నారు. ఈ పోటీల్లో విజేతలు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీలకు ఛీఫ్ ఆర్బిటర్‌గా జివి.కుమార్ వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడులకు చెందిన 30 మంది ఆర్బిటర్లుగా వ్యవహరిస్తున్నారన్నారు.

No.740/PW/EE/DB/YNM/2023-24
GOVERNMENT OF PUDUCHERRY
PUBLIC WORKS DEPARTMENT
YANAM - 533 464

Azadi Ka Amrit Mahotsav | G20 भारत 2023 INDIA

PRESS NOTICE FOR e-Tender

Date: 17-10-2023

On behalf of the President of India, tenders are invited through e-Tendering are invited by the Executive Engineer, Yanam Division, Public Work Department, Yanam for the following works from eligible firms/ Contractors registered with P.W.D., Puducherry. **The contractor/firms after purchasing the Digital Signature Certificate** can only be able to download the Press Notice Inviting Tender and other related documents and upload the bid document online by verifying the Tender Number assigned for each work from **https://pudutenders.gov.in**

Tender No.	Name of work	Approximate Estimated Cost (₹)	Earnest Money Deposit (₹)	Eligibility of Constractors	Cost of Tender Schedule	Time Allowed
126/EEY/ 2023-24	Construction of additional block over the existing First floor building at Dr. S.R.K.Govt. Arts College, Yanam.	₹59,47,470/- (inclusive of GST)	₹1,18,949/-	Class III and above	₹1000/- + GST @ 5%	04 (Four Months)
127/EEY/ 2023-24	Construction of CC drains at left out portion of leading drainage channel at Jammubadava in Kanakalapeta Village, Yanam	₹42,51,639/- (inclusive of GST)	₹85,033/-	Class III and above	₹500/- + GST @ 5%	04 (Four Months)
128/EEY/ 2023-24	Improvements and Facelift to the Mini Civil Station Building in Yanam	₹38,18,181/- (inclusive of GST)	₹76,364/-	Class IV and above	₹500/- + GST @ 5%	04 (Four Months)
129/EEY/ 2023-24	Providing Supply line to the New Colony at Savithri Nagar in Yanam	₹30,36,862/- (inclusive of GST)	₹60,737/-	Class IV and above	₹500/- + GST @ 5%	04 (Four Months)
130/EEY/ 2023-24	Construction of toilet block and urgent repairs for Rajeev Gandhi Govt. English Medium High School, Yanam.	₹29,77,195/- (inclusive of GST)	₹59,544/-	Class IV and above	₹500/- + GST @ 5%	04 (Four Months)
131/EEY/ 2023-24	Formation of Cement Concrete road to 4th, 5th and 6th cross roads on Northern side of parallel road in Sri Ram Nagar extension Colony, Yanam.	₹22,94,543/- (inclusive of GST)	₹45,891/-	Class IV and above	₹500/- + GST @ 5%	04 (Four Months)
132/EEY/ 2023-24	Construction of CC drains from New GLR to Sri Ganapathi temple Junction road in Kanakalapeta Village, Yanam.	₹21,56,900/- (inclusive of GST)	₹43,138/-	Class IV and above	₹500/- + GST @ 5%	04 (Four Months)
133/EEY/ 2023-24	Widening and Improvements to the road leading to Adi-Andhrapeta from Main road in Kanakalapeta Village, Yanam.	₹20,81,383/- (inclusive of GST)	₹41,628/-	Class IV and above	₹500/- + GST @ 5%	04 (Four Months)
134/EEY/ 2023-24	Improvements and facelift to the Regional Administrator office cum residence, Yanam.	₹10,74,359/- (inclusive of GST)	₹21,487/-	Class IV and above	₹500/- + GST @ 5%	04 (Four Months)

i) Availability of NIT from website 10.00 A.M on 20-10-2023 to 4.00 P.M on 30-10-2023
ii) Closing time for submission of e-tender : 30-10-2023 / 4.00 P.M
iii) Date and Time of opening of tender : 31-10-2023 / 10.30 A.M.

The Executive Engineer, Yanam Division, PWD, Yanam reserves the right to change the opening time and date of the tender for administrative reason by notifying the same in the website.

Tender schedule can be downloaded and submitted online through the website only by those contractors/ firms who are having Digital signature Certificate and the tender schedules cannot be purchased from the Office of the Executive Engineer, Public Works Department, Yanam by remitting the cash in the Office of the Executive Engineer and no pre request for issue of tender schedules will be entertained in the Office of the Executive Engineer.

The contractors who had downloaded the Tender Schedule from the website shall submit the Tender Schedule through online before the scheduled time of submission. (No-tender schedule to be sealed and brought to the Office of the Executive Engineer for placing in the Tender box). The contractor shall submit EMD and cost of tender schedule on or before 27-10-2023 at 4.00 P.M through online by Internet banking / NEFT / RTGS modes only for which Necessary challan will be available in the website.

Submission of EMD and Cost of Tender Document should be credited as detailed below:

The Contractor shall remit EMD and Cost of tender schedule on or before the closing date and time for submission of tender through online by Internet Banking of NEFT / RTGS modes. In Internet banking, bidders shall make payments using his / her internet banking enable account with any of the banks listed in the Annexure enclosed. The Payments gateway will display a list of banks wherein the bidder has to choose his / her bank. Upon selection, the bidder will be taken to the login page of his / her bank. The bidder has to login and proceed for paying the tender fees/ EMD. If the transaction is successful, system will be redirected to the e-Tendering portal for submission of bid.

To facilitate bidders who do not have internet banking facility, payment can be made offline through NEFT / RTGS mode. In this opinion, the contractor has to take printout of the NEFT / RTGS payment challan Auto-generated by the system and visit his / her bank to remit the requisite amount. Once payment is received in the pooling account the bidders will be able to proceed for bid submission by feeding the Unique Transaction Reference (UTR) number in the e-procurement portal.

It is advised that the bidders are advised to make payment one day in advance for validation purpose. ICICI Banks shall handle the queries of the bidders regarding online payment.

On the scheduled time and date of opening, the Executive Engineer authorizes the opening of tenders on the notified time. Constractor can access the particulars, after opening of e-tender in the web site. The Department will not liable for any delay in submission of e-tender.

A copy of the enlistment of contractor license issued by the competent authority (i.e.) copy of Registration should be scanned and uploaded.

A copy of GST registration should also be uploaded.

The Constractors who are having three works (or) more on hand at the time of tendering are not eligible to participate in the tender (PWD/ Other than PWD Constractors). While tendering all the Constractors should upload the declaration duly signed by them stating that, "I am not having three works on hand".

If the opening day of tender happens to be a Public Holiday the same will be opened on next working day.

The Executive Engineer, Yanam Division, Public Works Department, Yanam reserves the right to reject any or all the tenders without assigning any reason thereof.

The work is covered under Puducherry Goods and Services ACT 2017 and hence the contractors, Authorized Firms/ Dealers are requested to quote the rates including the effect of GST, Additional/ Separate claim for GST will NOT be entertained on any account after the award of work. The payment is also liable for TDS as instructed by the Commercial Tax Department bases on GST.

The contact details of the Local help desk e-procurement cell, 3rd floor, A Block, Chief Secretariat, Puducherry, in Phone Nos. 0413-2220225 / 0413-2220262.

Sd/- EXECUTIVE ENGINEER
YANAM DIVISION, P.W.D., YANAM

నిరవధిక దీక్షలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం, రౌతులపూడి

సమావేశంలో మాట్లాడుతున్న జయకర్

ఒపిఎస్ సాధన కోసం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో 19న యుటిఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద చేపట్టనున్న నిరవధిక నిరసన దీక్షలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పాదయాత్ర సమయంలో సిపిఎస్‌ను రద్దు చేస్తామని జగన్ హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాతయన ఆయన హామీని విస్మరించారన్నారు. మరింత ప్రమాద కరమైన జిపిఎస్‌ను ప్రవేశపెట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57ను అనుసరించి 2004 సెప్టెంబర్ ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన 11వేల మందికి తక్షణమపే ఒపిఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రౌతులపూడి తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద యుటిఎఫ్ నాయకులు నిరవధిక దీక్షల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కొరిప్రోలు హరిబాబు, బీరా తాతబాబు, నాగరాజు, సింహాచలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

గ్రామపంచాయతీ కార్యాలయం, పల్లం
కాట్రేనికోన మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
టెండరు నోటీసు
ర్.క. నెం.GP/Tender/01/2023-24 తేది.17-10-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలంలోని **పల్లం** గ్రామపంచాయతీకి చెందిన ఈ దిగువన ఉదహరించిన సరుకు సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు సరుకు 2023-2024 సం॥రంనకు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు **ది. 21-10-2023వ తేదీ శనివారం ఉదయం గం॥ 10.30ల నుండి సాయంత్రం గం॥ 3.00ల వరకూ** స్వీకరించబడును. తదుపరి మధ్యాహ్నం గం॥ 3.30లకు అప్పటికి హాజరులో గల టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

వ.నెం.	సరుకు వివరములు	ధరావత్తు
1	ప్రజారోగ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్)	1000-00
2	ఆఫీస్ స్టేషనరీ మరియు పుస్తకములు మరియు ఫారముల సరఫరా	500-00
3	సోడియం హైపోక్లోరిడ్ ద్రావణం సరఫరా	1000-00

గమనిక: పంచాయతి నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లించబడును.

శ్రీ మల్లాడి వీర బాబ్జి గ్రామ సర్పంచ్ - పల్లం
సం/- **పంచాయతి కార్యదర్శి** గ్రామపంచాయతీ, పల్లం

గ్రామపంచాయతీ కార్యాలయం, కందికుప్ప
కాట్రేనికోన మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
టెండరు నోటీసు
ర్.క. నెం.GP/Tender/01/2023-24 తేది.17-10-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలంలోని **కందికుప్ప** గ్రామపంచాయతీకి చెందిన ఈ దిగువన ఉదహరించిన సరుకు సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు సరుకు 2023-2024 సం॥రంనకు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు **ది. 20-10-2023వ తేదీ శుక్రవారం ఉదయం గం॥ 10.30ల నుండి సాయంత్రం గం॥ 3.00ల వరకూ** స్వీకరించబడును. తదుపరి మధ్యాహ్నం గం॥ 3.30లకు అప్పటికి హాజరులో గల టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

వ.నెం.	సరుకు వివరములు	ధరావత్తు
1	ప్రజారోగ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్)	1000-00
2	ఆఫీస్ స్టేషనరీ మరియు పుస్తకములు మరియు ఫారముల సరఫరా	500-00
3	సోడియం హైపోక్లోరిడ్ ద్రావణం సరఫరా	1000-00

గమనిక: పంచాయతి నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లించబడును.

శ్రీమతి చలగల వెంకటలక్ష్మి గ్రామ సర్పంచ్ - కందికుప్ప
సం/- **పంచాయతి కార్యదర్శి** గ్రామపంచాయతీ, కందికుప్ప

గ్రామపంచాయతీ కార్యాలయం, కాట్రేనికోన
కాట్రేనికోన మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
టెండరు నోటీసు
ర్.క. నెం.GP/Tender/01/2023-24 తేది.17-10-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలంలోని **కాట్రేనికోన** గ్రామపంచాయతీకి చెందిన ఈ దిగువన ఉదహరించిన సరుకు సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు సరుకు 2023-2024 సం॥రంనకు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు **ది. 20-10-2023వ తేదీ శుక్రవారం ఉదయం గం॥ 10.30ల నుండి సాయంత్రం గం॥ 3.00ల వరకూ** స్వీకరించబడును. తదుపరి మధ్యాహ్నం గం॥ 3.30లకు అప్పటికి హాజరులో గల టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

వ.నెం.	సరుకు వివరములు	ధరావత్తు
1	ప్రజారోగ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్)	1000-00
2	ఆఫీస్ స్టేషనరీ మరియు పుస్తకములు మరియు ఫారముల సరఫరా	500-00
3	సోడియం హైపోక్లోరిడ్ ద్రావణం సరఫరా	1000-00

గమనిక: పంచాయతి నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లించబడును.

శ్రీ గంటి వెంకట సుధాకరరావు గ్రామ సర్పంచ్ - కాట్రేనికోన
సం/- **పంచాయతి కార్యదర్శి** గ్రామపంచాయతీ, కాట్రేనికోన

గ్రామపంచాయతీ కార్యాలయం, చెయ్యేరు
కాట్రేనికోన మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
టెండరు నోటీసు
ర్.క. నెం.GP/Tender/01/2023-24 తేది.17-10-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలంలోని **చెయ్యేరు** గ్రామపంచాయతీకి చెందిన ఈ దిగువన ఉదహరించిన సరుకు సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు సరుకు 2023-2024 సం॥రంనకు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు **ది. 20-10-2023వ తేదీ శుక్రవారం ఉదయం గం॥ 10.30ల నుండి సాయంత్రం గం॥ 3.00ల వరకూ** స్వీకరించబడును. తదుపరి మధ్యాహ్నం గం॥ 3.30లకు అప్పటికి హాజరులో గల టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

వ.నెం.	సరుకు వివరములు	ధరావత్తు
1	ప్రజారోగ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్)	1000-00
2	ఆఫీస్ స్టేషనరీ మరియు పుస్తకములు మరియు ఫారముల సరఫరా	500-00
3	సోడియం హైపోక్లోరిడ్ ద్రావణం సరఫరా	1000-00

గమనిక: పంచాయతి నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లించబడును.

శ్రీ చెల్లి సురేష్ గ్రామ సర్పంచ్ - చెయ్యేరు
సం/- **పంచాయతి కార్యదర్శి** గ్రామపంచాయతీ, చెయ్యేరు

గ్రామపంచాయతీ కార్యాలయం, పల్లంకుర్రు
కాట్రేనికోన మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
టెండరు నోటీసు
ర్.క. నెం.GP/Tender/01/2023-24 తేది.17-10-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలంలోని **పల్లంకుర్రు** గ్రామపంచాయతీకి చెందిన ఈ దిగువన ఉదహరించిన సరుకు సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు సరుకు 2023-2024 సం॥రంనకు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు **ది. 20-10-2023వ తేదీ శుక్రవారం ఉదయం గం॥ 10.30ల నుండి సాయంత్రం గం॥ 3.00ల వరకూ** స్వీకరించబడును. తదుపరి మధ్యాహ్నం గం॥ 3.30లకు అప్పటికి హాజరులో గల టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

వ.నెం.	సరుకు వివరములు	ధరావత్తు
1	ప్రజారోగ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్)	1000-00
2	ఆఫీస్ స్టేషనరీ మరియు పుస్తకములు మరియు ఫారముల సరఫరా	500-00
3	సోడియం హైపోక్లోరిడ్ ద్రావణం సరఫరా	1000-00

గమనిక: పంచాయతి నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లించబడును.

శ్రీమతి నాతి అలివేణి గ్రామ సర్పంచ్ - పల్లంకుర్రు
సం/- **పంచాయతి కార్యదర్శి** గ్రామపంచాయతీ, పల్లంకుర్రు

గ్రామపంచాయతీ కార్యాలయం, బ్రహ్మసమేధ్యం
కాట్రేనికోన మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
టెండరు నోటీసు
ర్.క. నెం.GP/Tender/01/2023-24 తేది.17-10-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలంలోని **బ్రహ్మసమేధ్యం** గ్రామపంచాయతీకి చెందిన ఈ దిగువన ఉదహరించిన సరుకు సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు సరుకు 2023-2024 సం॥రంనకు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు **ది. 21-10-2023వ తేదీ శనివారం ఉదయం గం॥ 10.30ల నుండి సాయంత్రం గం॥ 3.00ల వరకూ** స్వీకరించబడును. తదుపరి మధ్యాహ్నం గం॥ 3.30లకు అప్పటికి హాజరులో గల టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

వ.నెం.	సరుకు వివరములు	ధరావత్తు
1	ప్రజారోగ్య సామాగ్రి (బ్లీచింగ్, ముగ్గు, ఫినాయిల్)	1000-00
2	ఆఫీస్ స్టేషనరీ మరియు పుస్తకములు మరియు ఫారముల సరఫరా	500-00
3	సోడియం హైపోక్లోరిడ్ ద్రావణం సరఫరా	1000-00

గమనిక: పంచాయతి నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లించబడును.

శ్రీ మల్లాడి ఏడుకొండలు గ్రామ సర్పంచ్ - బ్రహ్మసమేధ్యం
సం/- **పంచాయతి కార్యదర్శి** గ్రామపంచాయతీ, బ్రహ్మసమేధ్యం